క్లుప్తంగా

రెడ్డి నిత్యాన్నదాన సత్రంలో సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని రెడ్డి నిత్యాన్నదాన సత్రంలో శుక్రవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. దాతలు జొన్నలగడ్డ మదన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించిన రెండు అదనపు గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో సత్రం కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ముకుందారెడ్డి, పాపిరెడ్డి, రంగారెడ్డి, సత్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లంచ్ బాక్స్‌ల పంపిణీ



విద్యార్థులకు లంచ్ బాక్స్‌లు పంపిణీ చేస్తున్న ఫిరోజ్

చిలుకూరు : మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల 300 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ టిఫిన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు హాట్ బాక్స్‌లు, గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో టాప్ మార్కులు సాధించిన ఐదుగురికి హాట్ బాక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రహరీ నిర్మాణానికి సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఫిరోజ్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తమ్మనబోయిన శంకర్, పల్లా రామిరెడ్డి, దేశబోయిన నరసింహారావు, మామిడి శ్రీను, బూర వెంకన్న, బూర వీరబాబు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే మాధవ సేవ

అనంతగిరి : మానవ సేవే మాధవ సేవ అని సీనియర్ డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం మండలంలోని మొగలాయి కోటలోని ప్రభుత్వ పాఠశాలలో లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.25 వేలతో ఏర్పాటు చేసిన ప్యూరిఫయర్ వాటర్ ప్లాంటును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొగలాయి కోట మాజీ సర్పంచ్ లింగం రాఘవరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, సింగారెడ్డి నారాయణరెడ్డి, అప్పిరెడ్డి, రోషిరెడ్డి, గాయం అప్పిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నేరేడుచర్ల : ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు చెరుకు ఏకలక్ష్మి కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలన్నారు. ఆగస్టు 15 నుంచి గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని ప్రకటించినా నేటికీ అందలేదని అన్నారు. సమావేశంలో సంఘం నాయకురాళ్లు మొగిలిచర్ల రుద్రమ్మ, మంగమ్మ, జయమ్మ, శంబమ్మ, కృష్ణవేణి, వెంకటమ్మ తదితరులున్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

గరిడేపల్లి : మండలంలోని సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి మాజీ ఎంపీపీ భీమపంగు సోమమ్మ కుమారుడు శ్రీనివాస్ రూ. 50వేలు అందజేశారు. విద్యార్థులకు.. మైలా సీతయ్య రూ. 20వేలు విలువ గల క్రీడా దుస్తులు, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ గొట్టం నర్సింహారావు ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు, జవ్వాజి నాగరాజు ఐడీ కార్డులు ఇచ్చారు. పాఠశాలకు మాజీ సర్పంచ్ గుమ్మడేల్లి అంజయ్య మైక్‌సెట్ అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భీమపంగు సోమమ్మ, మాజీ సర్పంచ్‌లు సాముల వెంకట్‌రెడ్డి, కర్నాటి నాగిరెడ్డి, గుమ్మడెల్లి అంజయ్య, బరిగల వీరయ్య, మాజీ ఎంపీటీసీ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, మైలా సీతయ్య, నాగరాజు, సోమిరెడ్డి రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మేకల రాజారావు, ఉపాధ్యాయులు ఎమ్.గోవిందు, బి. సైదులు, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

మునగాల : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మునగాల మండలంలోని కొక్కిరేణిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన నూక వీరబాబు –శ్రీలత దంపతులు ఐడీ కార్డులు, టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి దాతలకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

భారత స్వాతంత్య్ర దినోత్సవాన్ని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పలు సంఘాలు, పార్టీల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



హుజూర్‌నగర్ : ఆర్డీఓ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, తదితరులు



కోదాడరూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, తదితరులు



నేరేడుచర్ల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయగీతం ఆలపిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు



నడిగూడెంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరిత



హుజూర్‌నగర్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన



చిలుకూరు : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయగీతం ఆలపిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి రామ్‌చందర్‌రావు, అధికారులు, సిబ్బంది



అనంతగిరి : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హిమబిందు



మఠంపల్లి : మట్టపల్లి వేదపాఠశాలలో..



మునగాల : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్



మోతె : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ఇండ్ల ధనమూర్తి



చిలుకూరు: జాతీయ జెండా రంగు దుస్తుల్లో చిన్నారి



హుజూర్‌నగర్‌లో..



మేళ్లచెరువు : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి



హుజూర్‌నగర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



మునగాల : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



గరిడేపల్లి : వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ కవిత, సిబ్బంది



పాలకవీడు : తహసీల్దార్ కార్యాలయంలో..



మోతె : జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకన్న, తదితరులు



కోదాడరూరల్ : కోదాడ గ్రంథాలయం వద్ద..



కోదాడరూరల్ : గణపవరంలోని గ్రంథాలయం వద్ద..



మఠంపల్లి : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎస్‌ఐ బాబు, సిబ్బంది

వ్యవసాయ కళాశాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, పాలకవీడు : నియోజకవర్గంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేశామని, కళాశాల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ముగ్దుం నగర్ వద్ద సర్వే నంబర్ 1041లో, మేళ్లచెరువు శివారులోని పాలగట్టు వద్ద, పాలకవీడు మండలం గుండ్లపాడు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను స్థానిక అధికారులు, నాయకులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం చూసిన స్థలాలను అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తన దగ్గరికి వచ్చే ప్రతినిధులు, నాయకులు శాలువాలు, పూలదండలు తీసుకొచ్చి వృథా ఖర్చులు చేయకుండా గ్రంథాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతో మంత్రి సందేశాన్ని అనుసరించిన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన పార్టీ విధేయుడు ఎన్ఆర్ఐ చలసాని రాజీవ్ జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి రూ.10 వేల చెక్కును మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జునరెడ్డి, కమలాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, నాయకులు తన్నీరు మల్లికార్జున్, కోతి సంపత్‌రెడ్డి, వెల్దండ వీరారెడ్డి, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, చెక్కర వీరారెడ్డి, శాగంరెడ్డి గోవిందరెడ్డి, సుబ్బారావు, మోతీలాల్, గోపాల్, ఎస్‌వీ సుబ్బారావు, జితేందర్ రెడ్డి, నాగిరెడ్డి, నరసింహారావు, శేషురెడ్డి, వెంకట్‌రెడ్డి, చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ శివారులో ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వానలు తెరిపిచ్చినా.. తేరుకోని షిర్డీసాయినగర్



షిర్డీ సాయినగర్‌లో ఇళ్ల చుట్టూ వరదనీరు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర రోడ్డులో హెచ్‌ఆర్ స్కూల్ వైపు గల షిర్డీసాయినగర్ వరద నుంచి ఇంకా తేరుకోలేదు. కోదాడ పెద్దచెరువు అలుగు పోస్తుండడంతో ఆ నీటి వరదంతా షిర్డీసాయినగర్ కాలనీలోకి చేరింది. వానలు తగ్గుముఖం పట్టి రెండు రోజులైనా చెరువు నుంచి వరద వస్తుండడంతో దిగువున ఉన్న షిర్డీసాయినగర్ కాలనీలోని కొన్ని ఇళ్లు నీటిముంపులోనే ఉన్నాయి. ఇప్పటికే ఆ కాలనీలోని ఇళ్లను అధికారులు నాలుగు రోజుల కిందట ఖాళీ చేయించారు.

కల్వర్టు దెబ్బతిని రాకపోకలు బంద్

నేరేడుచర్ల : మండలంలో కురిసిన భారీ వర్షాలకు పెంచికల్‌దిన్న గ్రామ పరిధిలోని గంటవారిగూడెం వద్ద కల్వర్టు దెబ్బతిన్నది. పెంచికల్‌దిన్న ఊర చెరువు నిండి అలుగు ద్వారా వచ్చే నీరు కల్వర్టు గుండా ఉధృతంగా ప్రవహించడంతో ధ్వంసమైంది. దీంతో ఈ రోడ్డు గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వివిధ పనుల నిమిత్తం నేరేడుచర్లకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెంచికల్‌దిన్న నుంచి తిరి వెళ్లాలంటే దూరభారం అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.



గంటవారిగూడెం వద్ద దెబ్బతిన్న కల్వర్టు

ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



హుజూర్‌నగర్ : నగదు చెక్కులతో విద్యార్థులు, కెనరా బ్యాంక్ మేనేజర్, హెచ్‌ఎం, ఉపాధ్యాయినులు

నేరేడుచర్ల : స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. గతేడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. క్రీడాకారులకు మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి రూ. 7 వేల విలువ గల బహుమతులు, విద్యార్థులకు పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు నాగమణి రూ.25 వేల నగదు, మెమొంటోలు అందజేశారు. పాఠశాల రిటైర్డు మాజీ హెచ్‌ఎం పోరెడ్డి శ్రీరాంరెడ్డి 8 నుంచి 10 తరగతులలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.10 వేల నగదు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ ఇంజమూరి శ్రావణి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, సీపీఐ నాయకులు ధనుంజయనాయుడు, చిలకరాజు శ్రీను, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు తదితరులు ఉన్నారు.

బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి

హుజూర్‌నగర్ : బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని హుజూర్‌నగర్ కెనరా బ్యాంక్ మేనేజర్ బాలాజీ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి పది తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు శుక్రవారం కెనరా విద్యా జ్యోతి పథకంలో భాగంగా రూ.24 విలువ గల నగదు చెక్కులను ప్రోత్సాహకంగా అందజేసి మాట్లాడారు. హెచ్‌ఎం జయప్రద, పీఈటీ జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న రిటైర్డు హెచ్‌ఎం

దాతల సహకారం అభినందనీయం

నడిగూడెం : పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సాయి ఈశ్వరి అన్నారు. శుక్రవారం మోడల్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థి బొడ్డు విగ్నేష్‌ను నడిగూడెం మాజీ సర్పంచ్ నూనె ఇందిర అభినందించి రూ.10 వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. మునగాల మండలం బరాఖత్‌గూడెంకు చెందిన రెడ్డిపల్లి రాంబాబు రూ.20 వేల విలువైన మైకును పాఠశాలకు బహూకరించారు. అలాగే తెల్లబల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన ఐపీఎస్ అధికారి కొల్లు సురేష్ సహకారంతో 10వ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులు శీలం నందినికి రూ.10 వేలు, గద్దం కీర్తికకు రూ.5 వేలు ప్రోత్సాహకంగా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, గ్రామపెద్దలు దేవబత్తిని వెంకటనర్సయ్య, నలమాద నారాయణరావు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం చిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామానికి చెందిన తిరగమళ్ల ప్రణయ్ పుట్టినరోజును పురస్కరించుకొని నాయనమ్మ– తాతయ్యలు తిరగమళ్ల కళావతి– భిక్షం దంపతులు వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. అదేవిధంగా పోలేనిగూడెం గ్రామానికి చెందిన రాసమళ్ల ఎలమంచమ్మ –శ్రీనివాస్ దంపతులు ఆశ్రమానికి 50 కేజీల బియ్యం అందజేశారు. కోదాడ పట్టణానికి చెందిన రావుల శృతి పుట్టినరోజును పురస్కరించుకొని తల్లి రావుల రమాదేవి అన్నదానం నిర్వహించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ముందుగా జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జయమనోహరి



నడిగూడెంలో వరద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జయమనోహరి

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్.జయ మనోహరి అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ముంపునకు గురైన ప్రాంతాన్ని శుక్రవారం ఆర్డీఓ చింతల సూర్యనారాయణతో కలిసి పరిశీలించి మాట్లాడారు. వర్షాల దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా గోరు వెచ్చని నీరు తాగాలని, వేడి పదార్థాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, చంద్రశేఖర్‌రాజు, కృష్ణమూర్తి, సుజాత, రాధ, లక్ష్మి, శ్రీలక్ష్మి, సైదమ్మ పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం : ఆర్డీఓ

భారీ వర్షాలకు నీట మునిగిన నడిగూడెం మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో గల ఇళ్లను శుక్రవారం కోదాడ ఆర్డీఓ చింతల సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. కాలనీకి మరోసారి వరద నీరు రాకుండా శాశ్వత మరమ్మతులు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం రత్నవరం రహదారికి పెట్టిన గండ్లను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ వి.సరిత ఉన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు

నడిగూడెం : భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలలోని పలువురి ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో శుక్రవారం నడిగూడెంకు చెందిన సామాజిక కార్యకర్త వల్లెపు శ్రీనివాస్ 45 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాతకొట్ల శ్రీనివాస్, దున్నా లింగయ్య, దున్నా అర్జున్, దున్నా రాజు, గుర్వయ్య, రవి, ఆనంద్, బాలేమియా, తిరుమలేష్, రాము, నాగరాజు, మురళి, శ్రీకాంత్, చరణ్, వీరబాబు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు



గోపిక, చిన్నికృష్ణుడి వేషధారణలో చిన్నారులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులు ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికమ్మ, చిన్ని కృష్ణుడి వేషాధారణలో అలరించా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుస్సా సులో చన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది



కోదాడరూరల్ : శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపుతిప్పిన అమరుడు శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిదని మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాయపూడి వెంకటనాయణ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారిపై ఉన్న కేసులను ఎత్తివేసి, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రచారి, ఉపాధ్యక్షులు వీరాచారి, జిల్లేపల్లి శ్రీధర్, హనుమాచారి, ఉపేంద్రచారి, నాగకృష్ణమాచారి, రాంబ్రహ్మచారి, సాయి, నరేష్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి జయంతి..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో హుజూర్‌నగర్ కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్, బీసీ సంఘం నాయకులు చేపూరి నరసింహాచారి, గోదూరి బ్రహ్మాచారి, ఉపేంద్రచారి, రాగి రాజశేఖర్, శ్రవణ్‌చారి, నాగాచారి, విజయ్‌చారి, బ్రహ్మచారి, ధూళిపాల శ్రీనివాసరావు, రాంబాబు, రాయల వెంకటేశ్వర్లు, గూడెపు దీప, శేఖర్, అశోక్, గురుస్వామి, వెంకటేశ్వర్లు, బాలాజీ, రాములు, శ్రీనివాస్, సైదయ్య, పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..